## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

హైదరాబాద్: అమృత్ తెలంగాణ:హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది.ఈ కేసులో ప్రధాన నిందితుడిగాఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో(ఎస్ఐబీ)మాజీచీఫ్ టి. ప్రభాకర్‌రావుకు నాంపల్లిలోని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. జూన్ 20వ తేదీలోగా కోర్టు ముందు హాజరుకావాలని స్పష్టం చేసింది. గడువులోగా ప్రభాకర్ రావు కోర్టు ముందు హాజరుకాని పక్షంలో ఆయనను 'ప్రొక్లెయిమ్డ్ అఫెండర్' (ప్రకటిత నేరస్థుడు)గా పరిగణిస్తామని కోర్టు హెచ్చరించింది. ఈ ఏడాది జనవరిలోనే ప్రభాకర్‌రావుతో పాటు మరో నిందితుడు ఎ. శ్రవణ్ కుమార్‌రావును ప్రొక్లెయిమ్డ్ అఫెండర్లుగా ప్రకటించే ప్రక్రియను ప్రారంభించేందుకు అనుమతించాలని కోరుతూ హైదరాబాద్ పోలీసులు నాంపల్లి కోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేశారు.వీరిద్దరూ విదేశాలకు పారిపోయారని, అధికారిక నోటీసులను పట్టించుకోకుండా అరెస్టు నుంచి తప్పించుకు తిరుగుతున్నారని పోలీసులు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు.


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక


## ఎడతెరిపి లేని వానలు..

హైదరాబాద్: అమృత్ తెలంగాణ:ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ నగరాన్ని ముసురు కమ్మేసింది.పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్,షేక్‌పేట్, మాదాపూర్, గచ్చిబౌలి, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, ఉప్పల్, ఎల్బీనగర్, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, ప్రాంతాల్లో భారీ వర్షం పడుతోంది. దీంతో ఆయా ప్రాంతాల్లోని ప్రధాన కూడళ్లలోకి నీరు చేరుకుంది. రోడ్లన్ని జలమయంగా మారాయి. ఉదయం అంతా ఆఫీసులకు వెళ్లే సమయం కావటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.కాగా నగరంలో మరో నాలుగు రోజుల పాటు వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. కొన్ని ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఇక, బుధవారం రాత్రి 11 గంటల వరకు అత్యధికంగా బండ్లగూడలో 8.88 సెంటిమీటర్లు, అంబర్ పేటలో 8.50, సైదాబాద్ 8.38, సరూర్ నగర్ 8.08, ఉప్పల్ 7.75, హిమాయత్ నగర్ 6.30, చార్మినార్?లో 5.85 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది.


సంపుటి: 01 సంచిక : 223. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శుక్రవారం.23.05.2025 పేజీలు:4, వెల:రూ.1.00


# హద్దులన్నీదాటుతున్నారు.. ఈడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: కేంద్ర దర్యాప్తు ఏజెన్సీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)పై భారత సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. తమిళనాడు ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ (టీఏఎస్ఎంఏసీ)పై మనీ లాండరింగ్‌కు సంబంధించి ఈడీ దర్యాప్తును తప్పుబట్టింది. కేంద్ర ఏజెన్సీ అన్ని పరిధులను దాటుతున్నదని, సమాఖ్య నిర్మాణాన్ని ఉల్లంఘిస్తున్నదని తెలిపింది. టీఏఎస్ఎంఏసీ ప్రధాన కార్యాలయంలో ఈడీ సోదాలను సవాలు చేస్తూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) బి.ఆర్ గవాయ్ నేతృత్వంలోని జస్టిస్ ఎ.జి మసీతో కూడిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం విచారిస్తోన్నది. తమిళనాడు ప్రభుత్వం తరఫున సీనియర్ అడ్వొకేట్ కపిస్ సిబల్ వాదనలు వినిపించారు. మద్యం దుకాణాలను కేటాయించిన కొంత మంది వ్యక్తులు నగదు తీసుకుంటున్నట్టు కార్పొరేషన్ గుర్తించిందని ఆయన చెప్పారు. 2014 నుంచి 2021 వరకు రాష్ట్ర ప్రభుత్వమే 41 ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేసిందనీ, ఇవి కూడా వ్యక్తుల పైనే కానీ కార్పొరేషన్‌పై కాదని కపిల్ సిబల్ కోర్టుకు స్పష్టం చేశారు. 2025లో ఈడీ రంగంలోకి దిగి.. కార్పొరేషన్, ప్రధాన కార్యాలయంపై దాడులు చేసిందని వివరించారు.కేంద్ర సంస్థ తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్(ఏఎస్‌జీ) ఎస్.వి రాజుకు సీజేఐ నోటీసును జారీ చేశారు. కార్పొరేషన్‌పై నేరం ఎలా ఉంటుందని ఏఎస్‌జీని సీజేఐ ప్రశ్నించారు. వ్యక్తులపై కేసు నమోదు చేయొచ్చు కానీ క్రిమినల్ విషయాల్లో కార్పొరేషన్‌పై ఎలా చేస్తారని అడిగారు. "మిస్టర్ రాజు, మీ ఈడీ అన్ని పరిమితులనూ దాటుతోంది" అని సీజేఐ గవారు అన్నారు. రెండువారాల్లోగా ఈడీ ప్రతిస్పందనను దాఖలు చేయాలని ఆదేశించారు. ఈలోగా, పిటిషనర్ల వాదన మేరకు తదుపరి చర్యలపై స్టే ఉంటుందని కోర్టు తెలిపింది. టీఏఎస్ఎంఏసీ తరఫున హాజరైన మరో సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ ఈడీ చర్యల గురించి కోర్టుకు తెలిపారు. కేంద్ర ఏజెన్సీ.. కార్పొరేషన్ ఉద్యోగుల




ఫోన్లను తీసుకొని, వాటిని క్లోన్ చేసిందని చెప్పారు. ఈడీ చర్యపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కాగా.. ఈ కేసు రాజకీయ నాయకుల రూ.1000 కోట్ల మోసానికి సంబంధించిందని ఏఎస్‌జీ తెలిపారు. ఈడీ దర్యాప్తులో ఎలాంటి దురుద్దేశం లేదనీ, అఫిడవిట్ దాఖలు చేస్తామని చెప్పారు. ప్రతిస్పందనను దాఖలు చేసిన తర్వాతే ఈ కేసును కోర్టు వింటుందని సీజేఐ గవారు స్పష్టం చేశారు. తమిళనాడులో మద్యం అమ్మకాలను పర్యవేక్షించే టీఏఎస్ఎంఏసీలో అవినీతి, ఆర్థిక అవకతవకలపై పెద్ద ఎత్తున దర్యాప్తు జరుగుతున్న నేపథ్యంలో ఈడీ ప్రవేశించింది. మార్చిలో కేంద్ర ఏజెన్సీ.. కార్పొరేషన్ కార్యాలయాల్లో సోదాలు జరిపింది. మార్చి 6 నుంచి మార్చి 8 మధ్య చెన్నైలోని కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో సహా 20 ప్రదేశాలలో ఈడీ అధికారులు దాడులు చేశారు. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం అధికారంలో ఉన్నది. వచ్చే ఏడాది రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం జరగాల్సి ఉన్నది.

# రాజీవ్ యువ వికాసం.. డిప్యూటీ సీఎం కీలక ప్రకటన

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల యువతకు ఈ పథకం ద్వారా ఆర్థికంగా చేయూతనివ్వనుంది. రాష్ట్రంలోని యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, చిన్న తరహా పరిశ్రమలు, వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి ఆర్థిక సహాయం అందించడం, నిరుద్యోగ సమస్యను తగ్గించడం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల యువతను ఆర్థికంగా అభివృద్ధి పరచటం వంటి లక్ష్యాలతో ఈ పథకాన్ని తీసుకొచ్చారు. 80 శాతం వరకు సబ్సిడీతో రూ.50 వేల నుంచి రూ. 4 లక్షల వరకు రుణాలు మంజూరు చేయనున్నారు. ఈ పథకానికి ఇప్పటికే యువత నుంచి అప్లికేషన్లు తీసుకున్నారు.




మార్చి 17 నుంచి ఏప్రిల్ 14 అప్లికేషన్ ప్రాసెస్ ముగియగా.. లక్షల్లో అప్లయ్ చేసుకున్నారు. ప్రస్తుతం దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ జరుగుతోంది. మండల స్థాయి కమిటీలు అర్హులను ఎంపిక చేసి జిల్లా స్థాయి కమిటీలకు జాబితాను అందజేస్తాయి. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క యువతకు శుభవార్త అందించారు. అచ్చంపేటలో జరిగిన ఇందిరా సౌర గిరి జల వికాస పథకం ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. రుణాల మంజూరు ప్రక్రియపై కీలక ప్రకనట చేశారు. రాజీవ్ యువ వికాస పథకానికి జూన్ 2న రూ.1000 కోట్ల నిధులు విడుదల చేస్తామని ప్రకటించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షమని, ఇందిరమ్మ రాజ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# పేదల ఇండ్లకు కేంద్రం మోకాలడ్డు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రధానమంత్రి ఆవాజ్ యోజన (పీఎంఏవై)లో 'హౌస్ ఫర్ ఆల్' అంటూ కేంద్ర ప్రభుత్వం నినాదమిచ్చినా ఈ స్కీమ్‌లో అనేక కఠిన నిబంధనలు పెట్టింది. బీజేపీయేతర ప్రభుత్వాలకు నిధులు ఇవ్వకుండా మెలిక పెడుతూ ఆంక్షలు విధించింది. ఆ నిబంధనలు మన రాష్ట్రానికీ నిధులు రాకుండా బ్రేకులు వేస్తున్నాయి. దీంతో ఆ స్కీమ్ నిర్వీర్యమవుతున్నది. 'లబ్ధిదారుడికి కరెంటు బిల్లు ఉండకూడదు. టూవీలర్ ఉండకూడదు. వికలాంగులు, ఒంటరి మహిళలు ఉండాలి' అంటున్న కేంద్ర సర్కారు వీటితోపాటు మరెన్నో షరతులు విధించింది. మరో ముఖ్యమైన షరతు రాష్ట్రంలో నిర్మించే ఇండ్లకు పీఎంఏవై లోగో పెట్టాలనే నిబంధనా ఉంది. పేదల ఇండ్లకు సింహభాగం నిధులను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. కేంద్రం చేసే కొద్దిపాటి సాయానికి కూడా ఆ లోగో ఎలా పెడతామంటూ రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గ్రామాల్లో రూ. 5.04 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో ఏడున్నర లక్షలు ఖర్చు చేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. తమ నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే నిధులిస్తాంటూ కేంద్రం కొర్రీలు పెట్టింది. అందుకే కేంద్ర ప్రతిపాదనను మాజీ సీఎం కేసీఆర్ తిరస్కరించారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా దాన్ని ఒప్పుకోబోమని తేల్చి చెప్పారు.

పట్టణాల్లో రూ. 1.50 లక్షలు, గ్రామాల్లో రూ. 72 వేలే

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం పేరుతో ఇల్లులేని పేదవారికి రూ.ఐదు లక్షలు, ఎస్సీ, ఎస్టీలకు రూ. ఆరు లక్షలు ఇవ్వాలని నిర్ణయించింది. అందులో పీఎంఏవై కింద పట్టణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి రూ. 1.50 లక్షలు, గ్రామీణ ప్రాంతాలకు రూ. 72వేలు ఇస్తామని కేంద్రం గతంలో ప్రకటించింది. ఆ నిధులను కూడా షరతులకు లోబడి విడుదల చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వమేమో ఇల్లు లేని పేదలు అని చెప్పింది. ఈ రెండింటి మధ్యన పొంతన కుదరకపోవడంతో రాష్ట్రానికి నిధులు రావడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి రావాల్సిన రూ. 500 కోట్లు ఇప్పటికీ రాలేదు. దీనికి మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదనే సాకును కేంద్రం చెబుతున్నది. షరతులు సడలించకుండా నిధులు ఇస్తున్నామంటూ కాగితాల్లో




చూపిస్తున్నది. పీఎంఏవై స్కీమ్ అర్బన్ ప్రాంతాలకు అనుకూలంగా ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల పేదలకు వర్తించటం లేదనే విమర్శలున్నాయి. కేంద్ర ప్రభుత్వం బీఆర్ఎస్ హయాంలో పట్టణ ప్రాంతాల్లో 1.60 లక్షల ఇండ్లకు మంజూరు ఇచ్చింది. తాజాగా మరో 1.13 లక్షల ఇండ్లను మంజూరు చేసింది. కానీ నిధులు మాత్రం ఉమ్మడి అకౌంట్‌లో ఉన్నాయి. రాష్ట్రానికి ఉపయోగం లేకుండా మ్యాచింగ్ గ్రాంట్ ఎలా ఇవ్వాలనేది రాష్ట్ర ప్రభుత్వ వాదన.

పది మందికి కూడా రాని పరిస్థితి

కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాష్ట్రంలో వంద మందిని సర్వే చేస్తే పది మందికి కూడా పీఎంఏవై ఇండ్లు రావడం లేదు. పీఎంఏవై లోగోను అప్‌లోడ్ చేయటం, ప్రతి ఇంటికి జియోట్యాగింగ్ చేయాలనే నిబంధనలు ఈ పథకానికి అడ్డుపడుతున్నాయి. సర్వే చేసిన రిపోర్టును కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేస్తే అసలు తీసుకోవడం లేదని అధికారులు చెబుతున్నారు. అత్యధికంగా ఇల్లులేని పేదలు ఉన్నప్పటికీ వారి పేర్లు అప్‌లోడ్ చేసినా కంప్యూటర్ తీసుకోవడం లేదు.ఫలితంగా లబ్దిదారులు ఎంపిక కావడం లేదు. దీంతో గత పదేండ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో ఒక్క ఇంటికి కూడా కేంద్ర సాయం అందడంలేదు.

# మన 'జూ'లు ప్రపంచస్థాయిలో నడవాలి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రపంచ స్థాయి విధానాలతో రాష్ట్రంలోని జూపార్కులను నడిపేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. జూ పార్కుల్లో జంతువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. అన్ని జూ పార్కులు, అర్బన్ ఫారెస్ట్ పార్కులను మెరుగైన సౌకర్యాలతో తీర్చిదిద్దాలని ఆదేశించారు. జూలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తే సందర్శకులు పెద్ద సంఖ్యలో వస్తారన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో జూస్ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (జపాట్) 14వ గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. అందులో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ (హెచ్ఓఎఫ్ఎఫ్), చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఏలుసింగ్ మేరు, సీసీఎఫ్‌లు ప్రియాంక



వర్గీస్, రామలింగం, జూ పార్క్స్ డైరెక్టర్ సునీల్ ఎస్. హేరామత్, డీఎఫ్ఓలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. సందర్శకుల అభిరుచుల మేరకు పర్యావరణానికి ఇబ్బంది కలగకుండా, అటవీశాఖకు ఆదాయం సమకూరే విధంగా పకడ్బందీ ప్రణాళికలతో జపాట్ పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలోని నెహ్రూ, కాకతీయ, పిల్లలమర్రి, లోయర్ మానేరు, కిన్నెరసాని పార్కుల్లో జంతు సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని కేబీఆర్, మృగవని, మహవీర్ హరిణ వనస్థలి, ఇతర అర్బన్ ఫారెస్ట్ పార్కుల్లో సందర్శకుల సంఖ్య పెరిగినట్టు అధికారులు మంత్రికి వివరించారు. అదనపు సౌకర్యాలపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ఉన్నతాధికారులకు పలు సూచనలు చేశారు. జూ పార్కుల నిర్వహణ బడ్జెట్ అనుమతులను మంత్రి నుంచి అధికారులు తీసుకున్నారు.

# తెలంగాణలో రైల్వే కనెక్టివిటీ పెంచండి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణలో రైల్వే కనెక్టివిటి పెంచడంతో పాటు పెండింగ్ ప్రాజెక్టులకు నిధులను విడుదల చేయాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా గురువారం ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని పలు రైల్వే స్టేషన్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వరంగల్ రైల్వే స్టేషన్లో పొంగులేటి, బేగంపేట రైల్వే స్టేషన్లో కోమటిరెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టుల పురోగతి, కొత్త వాటి అనుమతి, నిధుల మంజూరు విషయంలో ఉదారంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా వారు ప్రధానిని కోరారు. రూ. 24,500 కోట్ల వ్యయంతో 76 కిలోమీటర్ల పరిధిలో రెండో విడత హైదరాబాద్ మెట్రో నిర్మాణ పనులను చేపట్టేందుకు అనుమతులతో పాటు నిధులను విడుదల చేయాలనీ, రీజనల్ రింగ్ రోడ్‌కు సమాంతరంగా రైల్వేలైన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వికారాబాద్–కృష్ణా, కల్వకుర్తి–మాచర్ల, డోర్నకల్–మిర్యాలగూడ, డోర్నకల్–గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పరిశీలించాలని కోరారు.




మిర్యాలగూడ, నల్లగొండ రైల్వే స్టేషన్లను ఆధునీకరించాలనీ, యాదగిరి టూ హైదరాబాద్ ఎంఎంటీఎస్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సెంట్రల్, నార్త్ సెంట్రల్ రైల్వేకి మధ్యగా ఉన్న కాజీపేట స్టేషన్‌ను డివిజన్‌గా ప్రకటించాలని కోరారు. తెలంగాణలో గ్రామీణ ప్రాంతాల్లో మరింతగా రైల్వేల అనుసంధానాన్ని పెంచడానికి ఆరు కొత్త రైల్వే లైనన్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకోసం అవసరమైన భూసేకరణ సహా రాష్ట్ర ప్రభుత్వం అన్ని సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉందని వివరించారు.

# ఆఫీసుకు ఆలస్యంగా రావడమేంటి?

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మార్కెటింగ్ శాఖ అధికారులు, ఉద్యోగులపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయానికి వారు ఆలస్యంగా రావడంపై ఆయన సీరియస్ అయ్యారు. గురువారం హైదరాబాద్ బీఆర్‌కే భవన్‌లోని మార్కెటింగ్ శాఖ ప్రధాన కార్యాలయాన్ని మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రధాన కార్యాలయంలో ఫేస్ రికగ్నేషన్‌తో పాటు బయోమెట్రిక్ మిషన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలస్యంగా వచ్చిన సిబ్బంది మీద వెంటనే మెమో ఇచ్చి, సంజాయిషీ తీసుకోవాల్సిందిగా మార్కెటింగ్ డైరెక్టర్‌ను ఆదేశించారు. ఈ



మేరకు 53మంది రెగ్యులర్ సిబ్బందిలో 16మంది ఆలస్యంగా హాజర య్యారనీ, 42 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బందిలో ఐదుగురు మాత్రమే ఆలస్యంగా హాజరయ్యారనీ, వారికి మెమో జారీ చేశామని తెలిపారు. ఇకపై ఆలస్యంగా వచ్చిన అధికారులు, అందుబాటులో లేని అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డైరెక్టర్‌ను ఆదేశించారు.

# జమ్మికుంట రైల్వేస్టేషన్‌ను ఆధునీకరిస్తాం

కరీంనగర్ :అమృత్ తెలంగాణ: తమ ప్రభుత్వ హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయనడానికి కరీంనగర్ రైల్వేస్టేషన్ ఆధునీకరణే నిదర్శనమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దేశవ్యాప్తంగా ఆధునీకరి ంచిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం వర్చువల్‌గా ప్రారంభించారు.అందులో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండిసంజయ్ కుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, రైల్వే శాఖ ఉన్నతాధి కారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. అతి త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్‌భారత్ పథకంలో చేర్చి ఆధునీకరిస్తామన్నారు. కరీంనగర్ నుంచి హసన్‌పర్తి వరకు 61 కి.మీల నూతన రైల్వేలైన్ నిర్మాణంపై సర్వే పూర్తి చేసి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారు చేశామన్నారు. ఈ నూతన లైన్ నిర్మాణానికి రూ.1480 కోట్లు అవుతుందని డీపీఆర్‌లో పేర్కొన్నారని, దీనిపై త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా రూ.25 వేల కోట్లతో 1350 రైల్వేస్టేషన్లను 'అమృత్ భారత్' పథకం కింద ఆధునీకరిస్తున్నామని, వీటిలో రూ.2వేల కోట్లతో ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధాని మోడీ చేతుల మీదుగా వర్చువల్‌గా ప్రారంభించుకోవడం సంతోషదాయకమని అన్నారు.

# ఎర్రవల్లిలో కేసీఆర్‌తో భేటీ అయిన హరీశ్ రావు

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్ రావు సమావేశమయ్యారు. హరీశ్ రావు ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నుంచి నోటీసులు అందిన నేపథ్యంలో వీరిద్దరి మధ్య జరిగిన ఈ సమావేశానికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు అంశాలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇటీవల కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసిన



విషయం తెలిసిందే. కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు, ప్రస్తుతం బీజేపీ ఎంపీగా ఉన్న అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌కు కూడా కమిషన్ నోటీసులు పంపింది. నోటీసులు అందుకున్న 15 రోజుల్లోగా కమిషన్ ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని అందులో స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆదిలాబాద్, మావల, సత్నాల మండలల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు పరిశీలకులు , ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ గారు , పరిశీలకులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామ , మండల, బ్లాక్ , పట్టణ , జిల్లా అధ్యక్ష పదవులను భర్తీ చేసేందుకు ఆశావహుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు అతిధులు తెలిపారు. పార్టీలో ఉంటూ పార్టీకోసం కష్టపడే నాయకులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ప్రతీ పదవికి ఐదు చొప్పున అప్లికేషన్లు స్వీకరించి అధిష్టానానికి పరిశీలనకు పంపుతామన్నారు .అనంతరం అధిష్టానం నిర్ణయం మేరకు పదవుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందన్నారు. పార్టీ ఆదేశాను సారం పని చేయాలని పార్టీ సిద్ధాంతాలకు భిన్నంగా కార్యకర్తల ప్రవర్తన ఉంటే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ విషయంలో ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ కాదని పార్టీకి అందరూ సమానమే అన్నారు. పార్టీ పటిష్టతే అందరి లక్ష్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి మరియు అడ్డి భోజా రెడ్డి, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు భూపెల్లి. శ్రీధర్, ఆదిలాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేష్, మావల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, మావల వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, ఆదిలాబాద్ రూరల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాగన్న, సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావ్, మాజీ వైస్ ఎంపీపీ ఎల్టీ. భోజా రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుధాకర్ గౌడ్, ఆదివాసీ నాయకురాలు గంటు బాయి, మావల మండల్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ,అట్ల గోవర్ధన్, మాజీ సర్పంచ్ రాజారెడ్డి రెడ్డి, కుదురుపాక సురేష్, మరసుకోలా గౌతమ్, మరసుకోలా అశోక్,కొరటి ప్రభాకర్, ప్రవీణ్, కిష్టయ్య సుధాకర్ గౌడ్ నాగన్న,ఫెరోజ్ ఖాన్ సమ్ము భాయ్ రహీమ్, ఆఫ్సార్ ఖాన్ పాల్గొన్నారు

## విద్యారంగ సమస్యల పరిష్కారంతోపాటు, విద్యార్థుల భవిష్యత్తుకోసం ఏబీవీపీ పని చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు




సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ లోని శిశు మందిర్ లో నిర్వహించిన టిటిసి ఉచిత శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా సరస్వతి దేవి, స్వామి వివేకానంద చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉచిత కోచింగ్ సహకరించిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సన్మానించారు. అత్యధిక సభ్యత్వం నమోదు కలిగిన విద్యార్థి సంఘం ఏబీవీపీ అన్నారు. ఉచిత శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.... కార్యక్రమంలో ఎబివిపి నాయకులు రాష్ట్ర కార్యదర్శి రాంబాబు గారు కుమార్ రవి కిరణ్. అక్షయ్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు

## పెళ్లి వేడుకకు హాజరైన ఆత్రం సుగుణక్క




అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ గాదిగూడ: గొండ్వాన పంచాయతీ రాయి సెంటర్ సార్ మేడి జూగ్నాక్ భీంరావ్–సీతబాయి గార్ల కుమార్తె వివాహం గురువారం వైభవంగా జరిగింది.గాదిగూడ మండల కేంద్రంలో జరిగిన వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క హాజరయ్యారు.నూతన వధూవరులు మీరాబాయి–నైతం జంగు లను ఆశీర్వదించి,కానుకలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆదివాసీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఆత్రం సుగుణక్క క్యాంపు కార్యాలయం, ఉట్నూర్

## శుభకార్యాల్లో హాజరైన ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : నేరడిగొండ మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ షేక్ వాకీల్ మనవరాలి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్ నేడు నేరడిగొండ మండల కేంద్రంలోని సూర్య గార్డెన్ లో షేక్ వాకీల్ గారి మనవరాలు (షేక్ అహ్మద్ కూతురు) వివాహం , సయ్యద్ షరీఫ్ కొడుకు ఫైజ్ ఘనంగా జరిగింది ఈ వివాహ వేడుకకు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్ గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అయనతో పాటు బోథ్ వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, పాల శంకర్, యండి సద్దాం, జాదవ్ కపిల్,బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి , యండి యూసుఫ్, సయ్యద్ ముక్తియార్, పాషా పాల్గొన్నారు

## వర్షాకాలం వరద ముప్పు నివారణకు చర్యలు



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ వర్షాకాలంలో వరద ముప్పును నివారించేందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు జి.ఎన్.ఆర్ కాలనీ సమీపంలోని చెక్‌డ్యామ్ ఎత్తును తాత్కాలికంగా తగ్గించారు. గత సంవత్సరం జరిగిన భారీ వర్షాల నేపథ్యంలో చెక్‌డ్యామ్ పూర్తిగా నిండిపోవడంతో అదనంగా వచ్చిన నీరు కాలనీలలోకి ప్రవహించి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ సంబంధిత నీటిపారుదల, పురపాలక, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వర్షాకాలానికి ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారుల సమన్వయంతో పనులు చేపట్టి చెక్‌డ్యామ్ ఎత్తును తగ్గించగా, వర్షపు నీరు సమర్థవంతంగా ప్రవహించి దిగువ ప్రాంతాలకు చేరకుండా

ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు వర్షాకాలంలో ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఎలాంటి అత్యవసర పరిస్థితులకు తక్షణ స్పందన ఇవ్వడానికి ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా యంత్రాంగం వెల్లడించింది.

## రానున్న మూడు రోజులపాటు అకాల వర్షాలకు అప్రమత్తత , వరి దాన్య కోనుగోలు వేగవంతం చేయాలి రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు





భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో 18004251939 కంట్రోల్ నెంబర్ కు కాల్ చేయాలి కలెక్టర్.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి టెలి కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో అకాల వర్షాలు, వరి ధాన్యం కొనుగోలు, ఖరీఫ్ సీజన్ సన్నద్ధం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అకాల వర్షాలు ఇంకా 2, 3 రోజులు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరమైన విత్తనాలు, యూరియా కొరత లేకుండా చూడాలని సూచించారు. కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అన్న జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, rdo వినోద్ కుమార్, సంబంధిత అధికారులతో కలసి పాల్గొన్నారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందని, లోతట్టు ప్రాంతాలు, వాగుల వైపు ఎవరు వెళ్లకుండా భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని, వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతున్నదని ప్రజలను అప్రమత్తం చేయడంతో తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లు సమకూర్చడం జరిగిందని తెలిపారు. ఖరీఫ్ సీజన్ లో అవసరమైన విత్తనాలు, యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి నకిలీ, నిషేధిత విత్తనాలు విక్రయించకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో నకిలీ విత్తనాల అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

## కలెక్టరేట్ లో ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి దళిత మహిళలు, విద్యార్థుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహనీయుడు ఎం.భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి వేడుకలను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దళితుల అభ్యున్నతికి, ముఖ్యంగా దళిత మహిళల విద్యాభివృద్ధికి భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషి అపూర్వమన్నారు. ఆయన స్థాపించిన బాలికల పాఠశాలలు, విద్యాసంస్థలు దళితులకు వెలుగుల పతాకంగా నిలిచాయని కొనియాడారు. మహనీయుల జయంతులను అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని, వారి ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. వీటి ద్వారా యువతలో సమాజ సేవా స్ఫూర్తి పెంపొందుతుందని అభిప్రాయపడ్డారు. వర్మ ఆశయాలను నెరవేర్చే దిశగా చొరవ చూపాల అదనపు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అభివృద్ధి శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్, శంకర్, మోహన్ సింగ్, నరసింహ రెడ్డి, దళిత సంఘాల నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వర్షంతో రైతులు ఆందోళన పడవద్దు



ముధోల్ :అమృత్ తెలంగాణ: ధాన్యం తడిసిన ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దు అని తహశీల్దార్ శ్రీలత అన్నారు. ముధోల్ మండలంలోని చించాల, వెంకటాపూర్, ఎడ్ బిడ్, వరి కొనుగోలు కేంద్రాలను గురువారం రోజు తహశీల్దార్ పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని పరిశీలించి పలు వివరాలను రైతులు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వెంట వెంటనే ధాన్యాన్ని తూకం వేసి లారీలో వెంటనే రైస్ మిల్లుకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఆలస్యం చేయవద్దనిఅని అన్నారు. ఈ సందర్భంగా రైతులతో తహశీల్దార్ మాట్లాడారు. ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందన్నారు. ఎలాంటి ఆందోళన గురి కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నారాయణ రావు పటేల్, నిర్వాహకులు, రైతులు,ఉన్నారు.

## నిర్మల్ పట్టణాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి అభివృద్ధి అంశాలపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణంలోని ప్రధాన కూడళ్లను సుందరీకరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజ్ వంటి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ట్యాంకుల అభివృద్ధి, వీధి లైట్ల ఏర్పాటు, రోడ్ల విస్తరణకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పష్టంచేశారు. జూన్ 30లోపు గృహ, వాణిజ్య పన్నుల వసూలు వంద శాతాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వార్డులో పారిశుధ్య, డ్రై డే కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా దోమల నియంత్రణకు అవసరమైన ఫాగింగ్ మిషన్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. వీధి వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా మార్కెట్ ప్రాంతాల్లో తగిన సదుపాయాలు కల్పించాలన్నారు. ముఖ్య కూడళ్ల వద్ద వ్యర్థాలను పారవేయకుండా డస్ట్‌బిన్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పట్టణ అభివృద్ధికి కృషి చేయాలనీ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

కంఠేశ్వర్ :అమృత్ తెలంగాణ: దళిత మహిళలు, విద్యార్థుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన ఎం.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని ప్రధాన సమావేశ మందిరంలో భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి అదనపు కలెక్టర్ అంకిత్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. దళితుల అభ్యున్నతికి దళిత మహిళల విద్యార్జన కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 1906–1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని ఆయన సేవలను కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఈ వేడుకలు దోహదపడతాయని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారిణి నిర్మల, వివిధ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.







అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిన్న కురిసిన భారీ వర్షం కారణంగా ఖానాపూర్ మార్కెట్‌యార్డ్‌లో తడిసిన ధాన్యాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి రైతులు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. వర్షంతో ధాన్యం తడవడంతో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోరారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు నష్టపోకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధిక తూకం తో కొనుగోళ్లు జరిపితే సంబంధిత నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధాన్యం శుభ్రపరిచి, ఎండబెట్టే ఏర్పాట్లు చేయాలని, కొనుగోళ్లను వేగవంతం చేసి వెంటవెంటనే మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎంఎల్ఏ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, వర్షాలతో ధాన్యం తడవడం బాధకరమని, కొనుగోళ్లను వేగవంతం చేయాలనీ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పూర్తిగా రైతుల పక్షాన నిలుస్తుందని తెలిపారు. అధిక తూకాలు వేయడం, తక్కువ ధరలకు కొనుగోలు చేయడం వంటి పరిస్థితులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్‌యార్డ్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, సివిల్ సప్లై డి ఎం సుధాకర్, తహసీల్దార్ సుజాత, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నకిలీ భూమి పత్రాలు సృష్టించి, బాధితుని భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేసిన కేసులో ఇద్దరి అరెస్ట్, ముగ్గురిపై కేసు నమోదు - అదిలాబాద్ రెండవ పట్టణ సీఐ సిహెచ్ కరుణాకర్ రావు.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ టు టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు. బాధితుని ఫిర్యాదు మేరకు, A1) పవర్ నవనీత్, A2) గంద్రత్ మహేందర్, A3) పడాల చేతన్ కుమార్ లపై ఫోర్జరీ కేసు నమోదు. నకిలీ పత్రాలు సృష్టించి అమాయకులను మోసం చేసే వారిపై జిల్లా పోలీసుల ఉక్కు పాదం ఆదిలాబాద్ పట్టణంలోని మహాలక్ష్మి వాడకు చెందిన ఆరే సుదర్శన్ కు చెందిన ప్లాట్ కు నకిలీ దస్తావేజులను సృష్టించి, స్థలాన్ని కాజేయాలని దురుద్దేశంతో ఉన్న సందర్భంలో ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ముగ్గురి ప్రమేయం ఉందని తెలిసిందని, ఈ ముగ్గురిపై కేసు నమోదు అయిందని ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు తెలిపారు. నకిలీ పత్రాలు సృష్టించి అమాయకులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ వారిపై జిల్లా పోలీసులు ఉక్కు పాదం మోపుతారని హెచ్చరించారు. ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో బాధితుడు ఆరే సుదర్శన్ ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 189/25తో కేసు నమోదు అయిందని అందులో భాగంగానే ఆదిలాబాద్ పట్టణానికి చెందిన వారు

A1) పవార్ నవనీత్

A2) గంద్రత్ మహేందర్

A3) పడాల చేతన్ కుమార్ (పరారీ) లపై కేసు నమోదు చేసి అందులో ఇద్దరిని అరెస్టు చేయడం జరిగింది అని తెలిపారు. ఆదిలాబాద్ రెండవ పట్టణ సీఐ సిహెచ్ కరుణాకర్ రావు అరెస్టు చేసి ఈరోజు కోర్టు నందు హాజరు పరచగా కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ కు అదిలాబాద్ జిల్లా జైలుకు పంపడం జరిగిందని తెలిపారు. కేసు దర్యాప్తునందు మహాలక్ష్మి వాడలోని 122 స్క్వేర్ యార్డ్స్ భూమిని కాజేయాలని ఉద్దేశంతో A1 నవనీత్ కొనుగోలుదారుగా మరియు A3 పడాల చేతన్ కుమార్ అమ్మిన వ్యక్తిగా రిజిస్ట్రేషన్ ఆఫీసు నందు A2 గంద్రత్ మహేందర్ సహాయంతో రిజిస్ట్రేషన్ చేయించుకుని నకిలీ పత్రాలను సృష్టించి, సృష్టించిన పత్రాలు ఆధారంగా మున్సిపాలిటీ నందు డోర్ నెంబర్ను సేకరించడం జరిగిందని తెలిపారు. తదుపరి మున్సిపాలిటీ అధికారులు డోర్ నెంబర్ ను రద్దు చేయడం జరిగింది. నకిలీ పత్రాలను సృష్టించి అధికారులను మోసం చేయడం జరిగిందని తెలిపారు. అందుకుగాను ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 189/25 తో అండర్ సెక్షన్ 467 r/w 34 IPC కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకునే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ప్రజలందరూ జాగ్రత్తలు వహించాలని తెలిపారు. విచారణలో ఎవరైనా డోర్ నెంబర్ వచ్చే విధంగా కానీ నకిలీ పత్రాలను సృష్టించే విధంగా కానీ ప్రభుత్వ అధికారులు సహకరించినట్లయితే వారిపై చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.





# ప్రధాని చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్న జిల్లా కలెక్టర్ సన్మానిచ్చిన దళిత సంఘాలు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన అనుగారిన వర్గాలను మేలుకొల్పిన సంఘ సంస్కార్త భాగ్యరెడ్డి వర్మ 137అధికార జయంతి కార్యక్రమం లో భాగంగా ప్రగతి శిల బ్లాక్ ప్రోగ్రాం. అడ్మిటేషన్ నార్నూర్ బ్లాక్ లీక్ 2024 గాను జిల్లా కు ఎనలేని సేవాలాందించిన జిల్లా కలెక్టర్ గారికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి చేతుల మీదుగాఢిల్లీ లో ఉత్తమ పురస్కారం అందుకున్న సందర్బంగా వివిధ దళిత సంఘాలు ఆధ్వర్యంలో జిల్లా కాలెక్టర్ రిజర్వ షా గారిని ఘనంగా చాల్వతో సన్మానిచ్చి గౌతమ బుద్ధిని ఫోటో జ్ఞాపినను అందజేశారు.... ఈ కార్యక్రమం లో కొప్పుల రమేష్ మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు,రత్న జాడే ప్రజ్ఞ కుమార్, భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మేకల మల్లన్న మాల సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, బాలశంకర్ కృష్ణ మోచి సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి. షెడ్యూల్ కులాల అభిరుద్ధి శాఖ అధికారి సునీత గారు,ఎస్సి కార్పొరేషన్ ed శ్రీ మనోహర్ గారు, వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి,రాజా లింగు గారు, జిల్లా పరిశ్రమల అభిరుద్ధి శాఖ జిల్లా అధికారి పద్మవిభూషన్ g m D P R O గారు,

దళిత సంఘాల jac జిల్లా బాద్యులు శశి కాంత్ గారు, మాల సంఘం అసిసయేట్ ప్రెసిడెంట్ జిల్లా కార్యదర్శి,పాశం రాఘవేంద్ర. సమతా సైనిక్ దళ్ జిల్లా బాద్యులు రవి జబడే గారు విట్టల్ బుక్తే. దయానందు కంబ్లె మహేందర్, గంగాధర్, లలిత ఖిలరే,, బేబీ కానిందే బాయి. A s w నారాయణ రెడ్డి పూర్ణచందర్.గారు తదితరులు పాల్గొని జిల్లా కలెక్టర్ గారిని ఘనంగా సన్మానించారు.

# ఎడిటర్ల సంఘం జిల్లా నూతన అధ్యక్షులుగా ఫిరోజ్ ఖాన్ ఎన్నిక

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లా ఎడిటర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికను విజయవంతంగా నిర్వహించారు. ఈ ఎన్నికలు గురువారం జిల్లా కేంద్రం లోని సాక్షర దిన పత్రిక కార్యాలయంలో జరిగాయి. ఇందులో సంఘం సభ్యులు ఏకగ్రీవంగా కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఫిరోజ్ ఖాన్, ఉపాధ్యక్షుడు అమృత్, ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్ కోశాధికారి సత్య నారాయణ, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బి. సందేశ్ సయ్యద్ కరీం, డివిఆర్ ఆంజనేయులు, సయ్యద్ ఖమర్, రాజు రాథోడ్ లను ఎన్నుకున్నారు. ఎడిటర్ల లక్ష్యాలైన పత్రికా స్వేచ్ఛ, ఎడిటోరియల్ నాణ్యత, సభ్యుల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంటుందన్నారు. ఎన్నిక ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించబడిందని సంఘం నిర్వాహకులు, గౌరవ అధ్యక్షులు ఎలుగు లింగాన తెలిపారు. కార్యవర్గం సంఘం యొక్క లక్ష్యాలను మరింత బలోపేతం చేయడానికి, పత్రికా రంగంలో నూతన ఒరవడిని సృష్టించడానికి కృషి చేస్తుందని నూతన అధ్యక్షులుఫిరోజ్ ఖాన్ అన్నారు. మీడియా సంప్రదింపుల కోసం: ఆదిలాబాద్ జిల్లా ఎడిటర్ల సంఘం కార్యాలయం సాక్షర దిన పత్రిక విద్యానగర్ ఆదిలాబాద్.



నూతన జిల్లా అధ్యక్షునిగా ఫిరోజ్ ఖాన్

# కేసుల దర్యాప్తునందు నాణ్యత ప్రమాణాలను పాటించాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

**ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల మేళా.**

**యూఐ కేసులను పరిష్కరించేలా ఒకరోజు ప్రత్యేక డ్రైవ్.**

**పాల్గొన్న పోలీస్ స్టేషన్ అధికారులు, రైటర్లు, సిబ్బంది.**

**సాధ్యమైనంత వరకు పక్కా ప్రణాళికతో సబ్ డివిజనల్ పరిధిలో దాదాపు 300 కేసుల పరిష్కరించేలా చర్యలు.**





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో దీర్ఘకాలింగాకంగా పెండింగ్ లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను వీలైనంత త్వరగా సరైన సమయంలో, సరైన దర్యాప్తును నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ దర్యాప్తును పూర్తిచేసి ప్రజలకు న్యాయం చేకూరాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ ఐపీఎస్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో మూడు పట్టణ పోలీస్ స్టేషన్ లు, మూడు సర్కిల్ కార్యాలయాలు, మొత్తం 12 పోలీస్ స్టేషన్లో పరిధిలో దాదాపు 300 కేసులనుసాధ్యమైనంత వరకు పక్కా ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. బాధితులకు సరైన న్యాయం అనగా నేరస్తులకు శిక్షలు పడడమే అని తెలియజేశారు. ఒక్కో సర్కిల్ కార్యాలయ అధికారితో ప్రత్యేకంగా విడివిడిగా ఒక్కొక్క కేసుపై క్షుణ్ణంగా కేసు దర్యాప్తు, ప్రస్తుత పరిస్థితి పై ఆరా తీశారు. పెండింగ్లో ఉన్న కేసులను పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా పెండింగ్లో ఉన్న కేసులలో ఎంసి రిపోర్టులు, పీఎంఈ రిపోర్టు, ఎంవిఐ రిపోర్టులు, ఫైర్ అధికారి కార్యాలయంలో ఉన్న పెండింగ్ రిపోర్టులు, అగ్రికల్చర్ కార్యాలయంలో ఉన్న రిపోర్టులు లాంటి చిన్నచిన్న వాటిని త్వరగా సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ఎక్సైజ్ కేసులో నందు వారం రోజుల లోపు స్వాధీనం చేసుకున్న వాటిని ఫొరెన్సిక్ లాబరేటరీ కి పంపాలని సూచించారు. 41 A నోటీసులను వీలైనంతవరకు పూర్తిచేసి కేసు నమోదు అయిన వారికి అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని పెండింగ్లో ఉన్న కేసులను పూర్తి చేయాలని సూచించారు. రైటర్లకు మరియు కోర్టు డ్యూటీ అధికారులకు జవాబుదారితనం అలవర్చుకోవాలని సూచించారు. కేసుల పూర్తిలో ఎలాంటి తప్పులు లేకుండా అన్ని రకాల జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్ రావు, కె ఫణిదర్, వెంకటేశ్వరరావు, స్వామి, ఎస్సైలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో తలెత్తే సమస్యలకు నిర్మల్ పోలీస్ శాఖ సన్నద్ధత :: జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐ.పి.ఎస్



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : రాబోవు వర్షాల ప్రభావంతో జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా, పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు నిమిత్తం ఈ రోజు జిల్లా ఎస్పి డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ సాయుధ దళ ముఖ్య కార్యాలయం లో గల ఫ్లడ్ రిలీఫ్ కొరకు ఉంచిన సామగ్రిని తనిఖి చేయటం జరిగింది. జిల్లాలో భారీ వర్షాల కారణంగా కడెం, స్వర్ణ, గడ్డన్న ప్రాజెక్టులు దాదాపు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరు కునే అవకాశం ఉ ంటుంది. గత సవత్సరం గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండుకుండలా మారాయి . భారీ వర్షాలతో జిల్లాలని లోతట్టు ప్రాంతాలు జలమయం అయినపుడు వారిని కాపాడేందుకు జిల్లాలో ఎయిర్ బోర్డ్స్, లైవ్ జాకెట్స్, ట్యూబ్స్ మరియు రోప్ అన్నిటిని సిద్ధం చేయటం జరిగింది.

జిల్లాలో అనుకోని విపత్తులు ఏర్పడినప్పుడు ప్రాణహాని కలవకుండా వారిని సులువుగా కాపాడటం కోసం అన్ని చర్యలు తీసుకోవటం కోసం ముందస్తుగా సంబంధిత అధికారులతో తనిఖీ నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... నిర్మల్ జిల్లాలో అతి భారీ వర్షాల వల్ల వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ఎయిర్ బోర్డ్స్, లైవ్ జాకెట్స్, ట్యూబ్స్ మరియు రోప్ వస్తువులు పోలీస్ శాఖ వారికి చాలా అవసరం కాబట్టి అట్టి వాటిపై ఈ నెలలో పోలీస్ సిబ్బంది కి నిష్ణాతుల చేత శిక్షణ ఇవ్వటం జరుగును అని చెప్పారు. గతంలో 70 మందికి శిక్షణ ఇవ్వటం జరిగింది. జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెల్పినారు. వివిధ ప్రాంతాలలో చిక్కుకున్న వారిని పోలీస్ వారు వారి ప్రాణాన్ని పణంగా పెట్టి రోప్ తో, లైవ్ జాకెట్ తో రిస్క్ చేసి కాపాడటం కోసం ఈ శిక్షణ ఎంతో అవసరం అని సూచించారు. మన వద్ద ఉన్న ఎయిర్ బోర్డ్స్ సులువుగా, సిబ్బందికి కష్టం కలగకుండా వారిని కాపాడవచ్చును అన్నారు.

గత సవత్సరం వచ్చిన వరదల నష్టాలను దృష్టిలో ఉ ంచుకుని మరియు రాబోవు వర్షాల దృష్ట్యా అందరు పోలీసు అధికారులు సమాయత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రాంనిరంజన్, రమేష్, అర్.ఎస్.ఐ లు రవి కుమార్ , రాజ శేఖర్, సాయి కృష్ణ, స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు శివంగి టీం తదితరులు పాల్గొన్నారు

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కవితల పోటీలు.

జన్నారం : అమృత్ తెలంగాణ: జన్నారం మండల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కవితల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కవితల పోటీలను జూన్ రెండవ తేదీన మండల కేంద్రంలోని మేదరి వాడ హనుమాన్ టెంపుల్ దగ్గర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ కవితల పోటీలలో పాల్గొనాలన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 1116, రెండవ బహుమతిగా 516 మూడవ బహుమతిగా 316 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కవితల పోటీలలో బీసీ రిజర్వేషన్ల ఆవశ్యకత చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు విద్య ఉద్యోగాలు ప్రమోషన్లు 50 శాతం రిజర్వేషన్లు, తదితర బీసీ అంశాలపై నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న కవులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని పోటీలలో గెలుపొందాలని కోరారు. ఆసక్తి ఉన్నవారు క్రింది నెంబర్లను సంప్రదించాలన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేటీఆర్

తంగళ్ళపల్లి :అమృత్ తెలంగాణ: ఆపదలో ఉన్న ఆదుకోవాలని ఓ కుటుంబం కేటీఆర్ ను వేడుకోగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఆ కుటుంబానికి అండగా నిలిచి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడు మాజీ మంత్రి కేటీఆర్. తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన మహేష్ అనే యువకుడు బతుకుదెరువు కోసం ఎడారి దేశం పోయిన యువకున్ని వెక్కిరించింది.సౌదీలో 15 రోజుల క్రితం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు తనతో పాటు ప్రయాణిస్తున్న 8 మంది మృతి చెందగా మహేష్ ఒక్కడే తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. దీంతో అక్కడే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ సెల్ఫీ వీడియో ద్వారా తనను స్వదేశానికి తీసుకెళ్ళాలని కేటీఅర్ ను వేడుకున్నాడు.మహేష్ కుటుంబ సభ్యులను కలిసి మహేష్ తో వీడియో కాల్ లో మాట్లాడి వారి కుటుంబం తో పాటు మహేష్ కి కూడా ధైర్యం చెప్పి,ఆదుకుంటానని కేటీఆర్ భరోసా ఇచ్చారు.వెంటనే తన టీంను రంగంలోకి దింపి, సౌదీలోని మహేష్ కంపెనీ వాళ్ళతో మాట్లాడారు.కేటీఆర్ చొరవతో మహేష్ కు ట్రీట్మెంట్ చేస్తామని అంగీకరిస్తూ సౌదీలోని ప్రభుత్వ ఆసుపత్రికి కిమ్స్ యాజమాన్యం లేఖ రాశారు.చెప్పినట్లుగానే సౌది దవాఖాన నుంచి గురువారం మహేష్ ను



అంబులెన్స్ ద్వారా కిమ్స్ ఆసుపత్రికి కేటీఆర్ బృందం, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, చేర్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేటీఅర్ కు మహేష్ కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కూడా కేటీఆర్ కు ఆయన బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# భార్యను మానసికంగా, శారీరకంగా హింసించి ఆత్మహత్యకు కారణమైన భర్తకు 10 సం'' కఠిన కారాగార శిక్ష మరియు 10 వేల జరిమానా విధించిన జిల్లా అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ సీ ఎం రాజ్యలక్ష్మి.

## 13 మంది సాక్షుల వాంగ్మూలం.
## జైనథ్ పోలీస్ స్టేషన్లో కేసు.
## కేసు నిరూపణలో ప్రతిభ కనబరిచిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : వివరాలలో బోరజ్ గ్రామం సమీపంలో గల జిఎంఆర్ స్పిన్నింగ్ మిల్ క్వాటర్స్ వద్ద నిందితుడు సిడాం హిమంత్ రావు మరియు తన భార్య జీవనం సాగిస్తూ ఉండేవారు. భర్త అయినా సిడాం హిమంత్ రావు పెళ్లి అయిన సందర్భం నుండి ప్రతిరోజు మానసికంగా మరియు శారీరకంగా వేధింపులకు గురి చేయడంతో ఆమె తేదీ 23.06.2019 రోజున ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సందర్భంలో తండ్రి మడవి ఆనందరావు ఫిర్యాదు మేరకు భర్త సిడాం హిమంత్ రావు పై జైనథ్ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 79/2019 తో u/ sec 498-A,306 ఐపిసి తో కేసు నమోదు కాగా, జైనథ్ పోలీసులు విచారణ జరిపి కోర్టు నందు చార్జిషీటు దాఖలు చేయగా, కోర్టు డ్యూటీ అధికారి ఎంఏ జమీర్ సహకారంతో ఈరోజు వరకు 13 మంది సాక్షులను కోర్టు నందు ప్రవేశపెట్టి విచారించగా పి పి షైనీ సుల్తానా గారు సాక్షులను విచారించి నేరం రుజువు చేయగా, గౌరవ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీమతి సీఎం రాజ్యలక్ష్మి గారు ముద్దాయికి 10 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు పదివేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు అని కోర్టు లైసెన్ అధికారి ఏఎస్ఐ శ్రీమతి ఏ వెంకటమ్మ తెలిపారు. కోర్టు నందు నిందితునికి శిక్ష పడడంలో ముఖ్యపాత్ర పోషించిన పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# కుండపోతగా వర్షం కురవడంతో అప్రమత్తమైన మున్సిపల్ అధికారులు

కంఠేశ్వర్ :అమృత్ తెలంగాణ: నగరంలో ఆకాల వర్షంతో రోడ్లపై నిలిచిపోయిన నీటిని వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ సం బంధిత శానిటరీ ఇన్స్పెక్టరు, మున్సిపల్ సిబ్బందికి తెలియజేశారు. నిజామాబాద్ మున్సిపల్ పరిధిలో కుండపోతగా వర్షం కురుస్తున్నందున మున్సిపల్ అధికారులు అప్రమత్తమయ్యారు. బుదవారం రాత్రి నగరంలో భారీ వర్షం కురిసిన తర్వాత, కొన్ని ప్రాంతాల్లో రోడ్లపై లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోయింది. దీంతో నగరంలోని నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ ఆకస్మిక తనిఖీలు, అత్యవసర సమావేశం నిర్వహించారు. తెల్లవారుజామున జోన్-పోర్లో రాత్రిపూట కుండపోత వర్షం కురవడంతో గౌతమ్ నగర్, ఆదర్శ్ నగర్, కలెక్టరేట్ బైపాస్, గుమస్తా కాలనీ, శ్రద్ధానంద్ గంజ్, ఆల్ నిజామాబాద్ కాలనీ, గంజ్ వెజిటబుల్ మార్కెట్ రైల్వే ట్రాక్ నుండి అర్సపల్లి రైల్వే ట్రాక్, బోధన్ రోడ్, ఆర్ అండ్ బి కల్వర్ట్, డి-54 కెనాల్, డి-52 కెనాల్ వంటి అన్ని వర్షపాతం వర్ష ప్రభావ ప్రాంతాలను



కమిషనర్ పరిశీలించారు. నీరు నిలిచి ఉన్న వివిధ ప్రాంతాలను కమిషనర్ సర్ పరిశీలించారు. నిలిచిపోయిన నీటిని తొలగించాలని కమిషనర్ సర్ వెంటనే సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్ కు ఆదేశించారు. పట్టణం మొత్తం పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని ఇన్ఛార్జ్ ఎం హెచ్ ఓ శానిటరీ సూపర్వైజర్లను ఆదేశించారు. ఇంటింటికీ చెత్త సేకరణ, చెత్త ప్రదేశాల నుండి చెత్తను ఎత్తివేయడం, కాలువలను శుభ్రం చేయడం, సిల్ట్ ఎత్తివేయడం, చెత్త మరియు సిల్ట్ సేకరించిన చోట బ్లీచింగ్ పౌడర్ చల్లడం, షెడ్యూల్ ప్రకారం క్రమం తప్పకుండా దోమల నివారణ మందు పిచికారీ చేయడం ఫాగింగ్ చేయడం వంటివి చేశారు. డెంగ్యూ, మలేరియా, న్యుమోనియా వంటి ప్రమాదాల నుండి పౌరులను రక్షించడానికి నగరాన్ని చక్కగా శుభ్రంగా ఉంచాలని కమిషనర్ పారిశుధ్య విభాగానికి ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో పలు అంశాలపై చర్చించారు. అన్ని ఇంజనీరింగ్ వింగ్‌లు అండ్ పారిశుధ్య విభాగంతో లోతట్టు ప్రాంతాలు నాలాలను గుర్తించారు. నీటి ప్రవాహాన్ని సులభంగా కోసం జెసిబి ద్వారా తవ్వాలని, నిలిచిపోయిన నీటిని పర్యవేక్షించాలని, నిలిచిపోయిన ప్రాంతాల నుండి నీటిని శుభ్రంగా తీయాలని ఆదేశించారు.

# దళిత మైనర్ విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రిన్సిపల్ కు ఒక సంవత్సరం కఠినకారాగార జైలు శిక్షమరియు 9000/- రూపాయలు జరిమానా విధించిన ఆదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా పి. శివరామ్ ప్రసాద్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : వివరాలలో SR Prime స్కూల్ మావాలా స్కూల్ లో ప్రిన్సిపాల్ ఫణి మోహన్ రావు స్కూల్ లోవిద్యార్థిని పట్ల ఆసభ్యకరంగా ప్రవర్తి స్తుండే వ్యక్తి తేది. 03.01.2024 రోజు మధ్యాహ్నం సుమారు ఒంటి గంటల సమయంలో ముద్దాయి మైనర్ విద్యార్థిని కి తన క్యాబిన్ లో పిలిచి అసభ్య కరంగా ప్రవర్తించినాడు అని రిపోర్ట్ పై అప్పటి మావాలా ఎస్ఐ వంగ విష్ణు వర్ధన్ ఫిర్యాదును స్వీకరించి క్రైమ్ నెంబర్ 8/2024 %u/sec Sec 354,(A) 506 IPC & sec 3(1((r)(s)(w)(i)(ii) 3(2) (Va) of sc/st act sec 12 POCSO act &75 of JJ act కింద కేసు నమోదు చేసుకుని SC/ST act ఉండుట వలన శ్రీ L. జీవన్ రెడ్డి DSP. గారు కేసు విచారణ జరిపి చార్జ్ షీట్ దాఖలు చేయగా, ప్రస్తుత లైసెన్ ఆఫీసర్ జి పండరి మరియు కోర్టు డ్యూటీ అధికారి కోర్టు డ్యూటీ పోలీస్ ఆదికారి CH. సంతోష్ లు 17 మంది సాక్షులను కోర్టు నందు హాజరుపరచగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ బి. ప్రవీణ్ కుమార్ గారు నేరాన్ని రుజువు చేయించగా ఆదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గౌరవ శ్రీ డాక్టర్ పి. శివరామ్ ప్రసాద్ గారు తీర్పును వెలువరిస్తూ ముద్దాయికి ఒక సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు తొమ్మిది వేల రూపాయల జరిమాన విధించడం జరిగింది అని కోర్టు లైసెన్ అధికారి జి పండరి గారు తెలిపారు.

# హరిదా సాహిత్య సేవలు అభినందనీయం

కంఠేశ్వర్ : తెలంగాణ సాహిత్య యవనికపై హరిదా రచయితల సంఘం చేస్తున్న కృషి, సాహిత్య సేవలు అభినందనీయమని ప్రముఖ కవి మంజీరా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ సిద్దంకి యాదగిరి అన్నారు. ఆయన నిజామాబాద్ వచ్చిన సందర్భంగా గురువారం సుభాష్ నగర్ లోని బాయిస్ కాన్వెంట్ లో జరిగిన కార్యక్రమంలో హరిదా రచయితల సంఘం పక్షాన అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ భాషలో తొలిసారిగా వచన కవితా రచన, కథారచన పోటీలు నిర్వహించడం హరిదా రచయితల సంఘానికే చెల్లిందని ఆయన అభినందించారు. తెలంగాణ ఉద్యమ కాలంలో జన్మించిన హరిదా సంఘం ఆధ్వర్యంలో జిల్లా రచయితలు చేసిన పోరాటం ఆదర్శనీయమని, తెలంగాణ ఆవిర్భావమనంతరం తెలంగాణ సాహిత్య వికాసం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో మంజీరా రచయితల సంఘం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో హరిత రచయితల సంఘం నదీ సంస్కృతికి తార్కాణంగా నిలుస్తున్నాయని ఆయన వివరించారు.

# వావ్ చీర కట్టులో నీ అంత అందంగా మరెవ్వరు ఉండరేమో..!



హీరోయిన్స్ ను మోడ్రన్ డ్రస్ ల్లో స్కిన్ షో డ్రస్ ల్లోనే చూడాలని అభిమానులు ప్రేక్షకులు కోరుకుంటూ ఉంటారు. స్కిన్ షో చేసే వారికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.. అంతెందుకు స్కిన్ షో ఎక్కువగా చేసే హీరోయిన్స్ యొక్క ఇన్ స్టా గ్రామ్ పేజ్ కే ఎక్కువ మంది ఫాలోవర్స్ ఉంటారు. అయితే కొద్ది మంది హీరోయిన్స్ చీర కట్టు లో కూడా చూపు తిప్పుకొనివ్వకుండా అందంగా ఉంటారు అంటూ ఇలాంటి ఫోటోలను చూసిన సందర్భంలో అనిపిస్తూ ఉంది. కీర్తి సురేష్ కెరీర్ ఆరంభం నుండే స్కిన్ షో కి దూరంగా ఉంటూ వచ్చింది. స్కిన్ షో చేయని హీరోయిన్స్ కు పెద్దగా ఆఫర్స్ దక్కిన సందర్భాలు ఇండస్ట్రీలో లేవు. ఈ మధ్య కాలంలో హీరోయిన్ అంటే మినిమం నడుము నాభి తొడలు చూపించాల్సిందే. కానీ కీర్తి సురేష్ మాత్రం వాటికి దూరంగా ఉంటూ ఇలా పద్ధతైన చీర కట్టులోనే కనిపిస్తూ వచ్చింది. చీర కట్టు లో కనీసం నడుము అందం కూడా చూపించకుండా ఇంత అందంగా కనిపించగల హీరోయిన్ కీర్తి సురేష్ తప్ప మరెవ్వరు ఉండరేమో అంటూ అభిమానులు మాట్లాడుకుంటూ ఉన్నారు. ముద్దుగుమ్మ కీర్తి సురేష్ ఎరుపు చీరలో మెరిసి పోతుంది అంటూ అభిమానులు తెగ లైక్ చేస్తున్నారు. అందాలు ఆరబోయడం కంటే ఇలా చీర కట్టులో పద్ధతైన అమ్మాయిగా నే కీర్తి సురేష్ ను చూడాలని తాము కోరుకుంటున్నాం అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. మహానటి సినిమా తర్వాత పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ కీర్తి సురేష్ సర్కారు వారి పాట సినిమాలో కాస్త స్కిన్ షో చేసేందుకు ప్రయత్నించింది. ముందు ముందు మరింతగా స్కిన్ షో చేస్తుందా అనేది చూడాలి.


# జీరో సైజ్ నడుముతో మతి పోగొడుతోంది బాబోయ్



పదేళ్ల క్రితం వచ్చిన లవ్లీ సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ శాన్వి శ్రీవాస్తవ. ఈ అమ్మడు మొదట్లో ఒకటి రెండు సక్సెస్ లు దక్కించుకున్నా ఆ తర్వాత మాత్రం అదృష్టం కలిసి రాకపోవడంతో ఫెయిల్యూర్ లను చవి చూడాల్సి వచ్చింది. ఫెయిల్యూర్స్ వల్ల ముద్దుగుమ్మ శాన్వి శ్రీవాస్తవ కొన్నాళ్ల పాటు కనిపించకుండా పోయింది. తిరిగి సినిమా ఇండస్ట్రీలో పాగా వేసేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. పదేళ్ల క్రితం లవ్లీ సినిమాలో ఎలా అయితే కనిపించిందో ఇప్పుడు కూడా అంతే ఫ్రెష్ ఫేస్ తో అందంగా కనిపిస్తుంది అంటూ ఈ ఫోటోలు చూస్తూ ఉంటే అనిపిస్తుంది. అందాల విందు విషయంలో ఈ అమ్మడు ముందు ఉంటుంది అనడంలో సందేహం లేదు. తాజాగా ఇన్ స్టా లో ఈమె షేర్ చేసిన ఈ ఫోటో అందరి హృదయాలను దోచుకుంటుంది అనడంలో సందేహం లేదు. కనిపించని కనిపించకుండా ఉన్న నడుము అందంను ఈమె చూపించింది. జీరో సైజ్ నడుముకు ప్రత్యక్ష సాక్ష్యం అన్నట్లుగా చాలా మంది ఈమె నడుముకు కామెంట్స్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి పదేళ్లు అయినా కూడా ఇంత అందంగా కనిపిస్తున్న శాన్వి శ్రీవాస్తవ కి యంగ్ హీరోలు ఇప్పటికైనా అవకాశం ఇవ్వాలంటూ ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. సినిమాలతో సక్సెస్ అవ్వలేక పోతున్న శాన్వి ఇలా ఇన్ స్టా ఫోటోలతో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఇలా అయిన మళ్లీ సినిమాల్లో ఈమెకు ఆఫర్స్ రావాలని ఆశిస్తున్నారు. కేవలం సినిమాల్లోనే కాకుండా ఈమె సిరీస్ ల్లో కూడా నటిస్తే బాగుంటుందనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు.

# ఆదిపురుష్ బ్యూటీ చీర కట్టులో 'షో' అదుర్స్

తెలుగు లో చాలా సంవత్సరాల క్రితమే ఒక సినిమా లో నటించిన ముద్దుగుమ్మ కృతి సనన్ మళ్లీ ఇన్నాళ్లకు తెలుగు హీరో ప్రభాస్ తో కలిసి ఆదిపురుష్ సినిమా లో నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ అమ్మడు ప్రస్తుతం బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా దూసుకు పోతుంది. స్టార్ హీరోలకు ఈమె మోస్ట్ వాంటెడ్. భాష ఏదైనా అందరూ హీరోయిన్స్ సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్ స్టా లో అందాల ఆరబోత చేయడం కామన్ గా మారింది. బాలీవుడ్ లో ఎంతో మంది స్టార్ హీరోయిన్స్ తో పోల్చితే కృతి సనన్ అందాల ఆరబోత విషయంలో ఒక అడుగు ముందే ఉంటుంది అనడంలో సందేహం లేదు. కృతి సనన్ స్కిన్ షో చేసినా లేదంటే ఇలా చీర కట్టు లో కనిపించినా కూడా అభిమానులు ఆమెను ఆరాధిస్తూనే ఉంటారు.. అభిమానిస్తూనే ఉంటారు అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా ఈ అమ్మడు ఎంతటి బిజీగా ఉన్నా కూడా ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ను రెగ్యులర్ గా షేర్ చేసి అభిమానులను సంతృప్తి పర్చుతోంది.



## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# అందాల వేదిక.. నాభి అందాలతో స్టన్నింగ్ లుక్



బాణం అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన క్యూట్ హీరోయిన్ వేదిక ఆ తర్వాత తెలుగు తమిళం కన్నడ అని భాషా బేధాలు లేకుండా ప్రతి ఇండస్ట్రీలో కూడా సినిమాలు చేసుకుంటూ వస్తోంది. ఇక ఈ బ్యూటీ మొదట్లో చాలా హోమ్లీ గా కనిపించినప్పటికీ ఇప్పుడు మాత్రం గ్లామర్ ప్రజెంటేషన్ తో ఆశ్చర్యపరస్తోంది. ఎప్పటికప్పుడు వేదిక సరికొత్త గ్లామరస్ ఫోటోషూట్స్ తో ఆకట్టుకుంటూనే ఉంది. ఇటీవల కాలంలో ఇన్స్టాగ్రామ్ లో అత్యధిక ఫాలోవర్స్ ను సంపాదించుకున్న వారిలో వేదిక కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ మొదట్లో పెద్దగా గ్లామరస్ పాత్రల్లో అయితే కనిపించలేదు. ఇప్పుడు మాత్రం ఎలాంటి పాత్ర వచ్చిన సరే చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని ఈ ఫోటోషూట్స్ ద్వారా చెప్పుకునే చెబుతోంది. గతంలో వేదిక బికినీ అందాలతో కూడా స్టన్ అయ్యేలా చేసింది. ఇక తెలుగులో ఆమె బాణం తర్వాత మళ్ళీ అలాంటి మంచి సినిమాలో కనిపించింది లేదు. మధ్యలో బాలయ్య బాబుతో అలాగే మరికొన్ని చిన్న సినిమాల్లో నటించింది కానీ అవి ఏమీ వర్కౌట్ కాలేదు. ఇక తమిళంలోనే ఎక్కువగా అవకాశాలు అందుకుంటూ స్టార్ హీరోయిన్ గా గుర్తింపు అందుకోవడానికి ప్రయత్నాలు అయితే చేస్తోంది. రీసెంట్ గా అమ్మడు నడుము అందాలను హైలెట్ చేసిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. ఇంతకుముందు వేదిక బికినీలో కనిపించినప్పటికీ ఈ నాభి అందాలు మాత్రం అంతకుమించి అనేలా ఉన్నాయి అని ఆమె ఫాలోవర్స్ చాలా పాజిటివ్ గా స్పందిస్తున్నారు. ఏదేమైనా వేదిక మాత్రం గ్లామర్ పాత్రల్లో నటించడానికి ఆసక్తి చూపిస్తోంది. కానీ ఆమె అనుకున్నంత రేంజ్ లో మాత్రం అవకాశాలు రావడం లేదు. ఇక వేదిక ప్రస్తుతం తమిళ సినిమాలు మాత్రమే కాకుండా కన్నడ ఇండస్ట్రీలో కూడా మంచి అవకాశాలు అందుకునే ప్రయత్నం చేస్తుంది. ఇక తెలుగులో కూడా ఈ బ్యూటీకే రవితేజ సినిమాలో అవకాశం వచ్చే ఛాన్స్ ఉన్నట్లుగా కూడా కథనాలు వెలువడుతున్నాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com